# సాక్షి
# ప్రకాశం

శనివారం । 11 । నవంబర్ । 2023






**జగన్ మళ్లీ రావాలనేది ప్రజల ఆకాంక్ష**

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలనేది ప్రజల ఆకాంక్ష అని జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. - IIలో..



**సమస్యలకు సత్వర పరిష్కారం**

పోలీసు సిబ్బంది వ్యక్తిగతమైన సమస్యలుంటే తన దృష్టికి తేవాలని ఎస్పీ మలికగర్గ్ సూచించారు. పోలీసు గ్రీవెన్స్‌లో అర్జీలు స్వీకరించారు. - IIలో..

గరిష్టం/కనిష్టం
32.5/25.2

**వాతావరణం**

ఆకాశం నిర్మలంగా ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. వాతావరణంలో తేమ శాతం అధికం.

## న్యూస్‌రీల్

### నేడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

**ఒంగోలు:** భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా స్థానిక పాత కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న ఆజాద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించే కార్యక్రమం శనివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి డాక్టర్ ఎ.సునీల్ కన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆజాద్ జయంతిని ఏటా జాతీయ మైనార్టీల సంక్షేమ దినోత్సవంగాను, జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా విగ్రహానికి పుష్పమాలంకరణ కార్యక్రమం అనంతరం స్థానిక ప్రకాశం భవనంలోని స్పందన భవన్‌లో జయంతి కార్యక్రమం నిర్వహిస్తారని, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

### కలెక్టర్‌ను కలిసిన ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న హేమంత్‌కుమార్


**ఒంగోలు అర్బన్:** వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్‌గా నియమితులైన డాక్టర్ పీ హేమంత్‌కుమార్ శనివారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ దినేష్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో ఆరోగ్యశ్రీని పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.

### 20 లోపు పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించాలి

**ఒంగోలు:** 2024 మార్చి/ ఏప్రిల్‌లో నిర్వహించే పదో తరగతి పరీక్షల ఫీజును ఈనెల 20వ తేదీలోపు అపరాధ రుసుము లేకుండా చెల్లించవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి వీఎస్ సుబ్బారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.50 అపరాధ రుసుముతో ఈనెల 25వ తేదీలోపు, రూ.200 అపరాధ రుసుముతో ఈనెల 30వ తేదీ వరకు గడువు ఉందన్నారు. రూ.500 అపరాధ రుసుముతో డిసెంబర్ 5వ తేదీలోపు చెల్లించవచ్చని, పరీక్షకు సంబంధించిన ఫీజును సీఎఫ్‌ఎంఎస్ ద్వారానే చెల్లించాలన్నారు. ఆన్‌లైన్ అప్లికేషన్స్ లింక్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బీఎస్‌ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందన్నారు. ప్రధానోపాధ్యాయులు తమకు కేటాయించిన యూజర్ ఐడీ, పాస్‌వర్డు ద్వారా లాగిన్ కావాలని డీఈవో సూచించారు. మూడు సబ్జక్టులకు తక్కువైతే రూ.110, మూడు సబ్జక్టులకు మించితే రూ.125 పరీక్ష ఫీజు చెల్లించాలన్నారు. మైగ్రేషన్ సర్టిఫికెట్ అవసరం అని భావించిన విద్యార్థులు రూ.80 అదనంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు.

### జాబ్‌మేళాలో 18 మంది ఎంపిక

**ఒంగోలు టౌన్:** జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మినీ జాబ్‌మేళాలో 18 మంది ఎంపికయ్యారు. పేటీఎం, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో మార్కెటింగ్, సేల్స్ ఆఫీసర్, అడ్వైసర్స్ సెక్టార్‌లలో వివిధ ఉద్యోగాలకు నిర్వహించిన జాబ్‌మేళాలో మొత్తం 57 మంది హాజరుకాగా వారిలో 18 మంది ఎంపికయ్యారని జిల్లా ఉపాధి అధికారి టి.భరద్వాజ తెలిపారు. ఇంటర్వ్యూల్లో ఎంపికైన అభ్యర్థులకు నెలకు 15 నుంచి రూ.21 వేల వేతనం ఇస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆర్.లోకనాథం, జూనియర్ ఎంప్లాయ్‌మెంట్ అధికారులు ఎస్.ఇందిరా దేవి, టీజే రాజారావు, యంగ్ ప్రొఫెషనల్ డి.రమేష్ బాబు పాల్గొన్నారు.



దోర్నాల మండలం యడవల్లి గ్రామానికి చెందిన శింగాబిన ఆవులయ్య ఇటుకల బట్టీలో ట్రాక్టర్ డ్రైవర్. రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన అతడికి మంగళవారం తెల్లవారుజామున గుండెలో నొప్పి వచ్చింది. గ్యాస్ట్రబుల్ అనుకొని మందులు వేసుకున్నాడు. అయినా తగ్గకపోవడంతో వెంటనే మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించారు. అక్కడ ఈసీజీ తీసిన వైద్యులు గుండెపోటు వచ్చినట్లు గుర్తించి ప్రథమ చికిత్స చేసి వెంటనే ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. జీజీహెచ్‌లో స్టెమీ నోడల్ ఆఫీసర్, కార్డియాలజిస్టు డాక్టర్ కుంచాల వెంకటేశ్వరరావు అత్యవసర చికిత్స ప్రారంభించారు. స్టెమీ వైద్యంలో భాగంగా రోగికి టెనెక్టిప్లస్ అనే ఇంజక్షన్ చేశారు. గుండెపోటు వచ్చిన 4 గంటల్లోపే ప్రథమ చికిత్స చేయడం, అంబులెన్స్ ద్వారా ప్రభుత్వమే ఒంగోలుకు తరలించి మెరుగైన, ఖరీదైన వైద్యాన్ని అందించడంతో ప్రాణాపాయం నుంచి బయటపడిన ఆవులయ్య కోలుకుంటున్నాడు.



ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతున్న దోర్నాలకు చెందిన ఆవులయ్య

# ఉచితంగా సంజీవని..!

- పేద గుండెకు స్టెమీ రక్షణ
- ఖరీదైన ఇంజక్షన్లను ఉచితంగా అందజేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- మారుమూల ప్రజలకు సైతం అందుబాటులో గుండెపోటు చికిత్స
- జిల్లాలో ఇప్పటి వరకూ 12 మంది ప్రాణాలు కాపాడిన వైనం

**ఒంగోలు టౌన్:**

హఠాత్తుగా తీవ్రమై గుండెపోటు వచ్చిన వారిని వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్తేగాని బతికించలేం ..చాలా సందర్భాల్లో సత్వర చికిత్స అందకపోవడంతో ఆస్పత్రికి తీసుకెళ్లేలోపు మరణాలు సంభవిస్తున్నాయి. గోల్డెన్ అవర్‌లో చికిత్స అందించి ప్రాణాలు కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. వైద్యారోగ్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. కోట్లాది రూపాయిలు కేటాయించి ఖరీదైన వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందిస్తున్నారు. తాజాగా పేదల గుండెకు రక్షణ ఇచ్చేందుకు ఇటీవల స్టెమీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు.గుండెపోటు వచ్చిన వారి ఈసీజీలో మార్పులను వైద్య పరిభాషలో ఎస్టీ ఎలివేషన్ అంటారు. అందుకే ఈ కార్యక్రమానికి ఎస్టీ ఎలివేషన్‌లోని తొలి ఆంగ్లాక్షరాలతో స్టెమీ అని పేరు పెట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా వైద్యశాలల్లో విధులు నిర్వహిస్తున్న వంద మంది వైద్యులు, నర్సులకు గుండెకు సంబంధించి ప్రథమ చికిత్సలు, పరీక్షలు చేయడంలో శిక్షణ ఇచ్చారు. గుండెనొప్పితో ఆస్పత్రికి వచ్చిన రోగులకు తొలుత ఈసీజీ తీసి గుండె జబ్బును నిర్ధారిస్తారు. గుండెపోటు వచ్చిందని నిర్ధారణ జరిగితే వెంటనే ప్రథమ అవసరమైన చికిత్స చేస్తారు. అక్కడి నుంచి దగ్గరలో ఉండే టెరిటరీ ఆసుపత్రికి తరలిస్తారు. ఈ లోగా రిపోర్టును మొబైల్, రిఫరల్ లెటర్ ద్వారా సమాచారం అందిస్తారు. వెంటనే ఇంజక్షన్ చేసి ప్రాణాపాయం లేకుండా కాపాడతారు. ప్రస్తుతం జిల్లాలో ఒంగోలు రిమ్స్ ఆస్పత్రిలో స్టెమీ సౌకర్యం అందుబాటులో ఉంది. త్వరలోనే జిల్లా వ్యాపంగా ఏరియా ఆసుపత్రులు, ఎంపిక చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో దీన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. అక్టోబర్‌లో ఒంగోలు రిమ్స్‌లో స్టెమీ కార్యక్రమాన్ని ప్రారంభించగా ఇప్పటి వరకు 12 మందికి అత్యవసర వైద్యంతో ప్రాణాలను కాపాడారు.

### త్వరలో క్యాథ్‌ల్యాబ్ ఏర్పాటు...

గుండెపోటు వచ్చిన రోగులను గుంటూరుకు రెఫర్ చేయాల్సి వస్తోంది. రిమ్స్‌లో క్యాథ్‌ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. క్యాథ్‌ల్యాబ్ ఏర్పాటుతో ఇక్కడే యాంజియోగ్రామ్, స్టెంట్, బైపాస్‌లను పూర్తిగా ఉచితంగా చేయనున్నారు. రిమ్స్ కార్డియాలజీ విభాగంలో అవసరమైన వైద్య సౌకర్యాలు ఉన్నాయి. కార్డియాలజిస్టుతో పాటుగా కార్డియాలజీ టెక్నీషియన్, ఈసీజీ, క్యాథ్‌ల్యాబ్ టెక్నీషియన్లు అందుబాటులో ఉన్నారు. హౌస్‌సర్జన్లు, ట్రైనీ నర్సులు ఉన్నారు. మిగిలిన సిబ్బందిని కూడా భర్తీ చేయడానికి అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు.

### జగనన్నకు కృతజ్ఞతలు



నా భర్తకు గుండెపోటు వచ్చినట్లు మార్కాపురంలో డాక్టర్లు చెప్పగానే నా గుండె పగిలినట్లయింది. ఆ డాక్టర్లే మమ్మల్ని ఒంగోలు రిమ్స్‌కు పంపించారు. ఇక్కడికి వచ్చిన వెంటనే ఇంజక్షన్ చేశారు. రూ.50 వేల ఇంజక్షన్ చేసినట్లు తెలిసింది. ఇంత ఖరీదైన ఇంజక్షన్ ఉచితంగా చేసి నా భర్త ప్రాణాలను రక్షించిన జగనన్నకు మేము రుణపడి ఉంటాం.

శింగా గంగాదేవి, ఆవులయ్య భార్య

### సామాన్యులకు ఉపయోగం



స్టెమీ ప్రోగ్రాం సామాన్యులకు ఎంతో ఉపయోగం. గుండెపోటు వచ్చినట్లు గుర్తించిన వెంటనే ఖరీదైన టెనిక్టిప్ ప్లస్ ఇంజక్షన్లు చేస్తే వారి ప్రాణాలను కాపాడవచ్చు. ఈ వైద్యం బయట ఆసుపత్రుల్లో చేయాలంటే చాలా ఖర్చుతో కూడుకున్నది. అంతటి ఖరీదైన వైద్యాన్ని పూర్తిగా చేస్తున్నాం. ఎవరైనా గుండెనొప్పిగా ఉండనిపించగానే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు చేయించుకుంటే మంచిది. సకాలంలో వైద్యం చేయించుకుని ప్రమాదం నుంచి బయటపడే అవకాశాలు ఉంటాయి.

డాక్టర్ కుంచాల వెంకటేశ్వరరావు,
కార్డియాలజిస్ట్, స్టెమీ నోడల్ ఆఫీసర్

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకం

- అభివృద్ధిని కూడా అందించటంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు
- "ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన కలెక్టర్ దినేష్ కుమార్

**ఒంగోలు సబర్బన్:** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకం అందించటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ అన్నారు. అదేవిధంగా అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరువ చేయటంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. ఈ మేరకు శుక్రవారం బలరాం కాలనీలో ''ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే'' కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలరాం కాలనీ సచివాలయం పరిధిలో ఇప్పటి వరకు లబ్ధిదారులకు అందజేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాల బోర్డును కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలోని బలరాం కాలనీ వార్డు సచివాలయం పరిధిలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం వెల్లివిరిసిందన్నారు. ఒక్క బలరాం కాలనీ వార్డు సచివాలయం పరిధిలోనే ఇప్పటి వరకు రూ.16.26 కోట్లు అర్హులైన లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు ఇంత మొత్తాన్ని అందించారో వెల్లడించారు. ఇంకా ఎవరైనా లబ్ధిదారులుంటే అర్హత కలిగిని వారికి ప్రభుత్వం అందించే అన్నిరకాల సంక్షేమ పథకాలను అందిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు ఏవిధంగా చేరవేసిందో తెలిపేలా ప్రతి సచివాలయం పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. బలరాం కాలనీ సచివాలయం పరిధిలో రూ.17.73 కోట్లలో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఒంగోలు నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు చాలా గొప్పగా పనిచేస్తున్నారని కీర్తించారు. శనివారం నుంచి వాలంటీర్లు ఆయా సచివాలయాల పరిధిలో ప్రతి ఒక్కరూ 15 ఇళ్లకు వెళ్లి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఇప్పటి వరకు వారి కుటుంబం ఎంతమేర లబ్ధి పొందింది, ఎంతమేర మేలు జరిగింది అన్న అన్ని విషయాలను వారికి వివరిస్తారన్నారు. ఒంగోలు నగరంలోని వార్డు సచివాలయాల పరిధిలో వారం రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో ఆయుష్మాన్ భారత్ కార్డులను లబ్ధిదారులకు అందించారు. 3వ డివిజన్ కార్పొరేటర్ గందు ధనలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ, పార్టీ నాయకులు రాయపాటి అంకయ్య, ఎంహెచ్‌ఓ మనోహర్ రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ ఎన్.పిచ్చయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులతో పాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## విజ్ఞాన వీచిక

- రాష్ట్ర స్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఏడు ప్రాజెక్టులు



ప్రశంసపత్రాలు అందుకున్న విద్యార్థులతో డీఈవో వీఎస్ సుబ్బారావు

**ఒంగోలు:** రాష్ట్ర స్థాయిలో నిర్వహించే జాతీయ స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలకు జిల్లా నుంచి ఏడు ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. స్థానిక డీఆర్‌ఆర్‌ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయి ప్రాజెక్టుల ప్రదర్శనకు 50 ఉన్నత పాఠశాలల నుంచి 151 ప్రాజెక్టులు వచ్చాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తాము ఎటువంటి ప్రాజెక్టును ఎంచుకున్నది, అది సమాజానికి ఎలాంటి మేలు చేకూరుస్తుందనే అంశాలను వివరించారు. న్యాయ నిర్ణేతలు విద్యార్థులు చెబుతున్న ప్రాజెక్టు రిపోర్టును క్షుణ్ణంగా పరిశీలించి ఏడు ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన ప్రాజెక్టులను ఈనెల 29, 30 తేదీల్లో విజయవాడ కేఎల్ యూనివర్శిటీలో నిర్వహించే రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో విద్యార్థులు ప్రతిభను చాటాల్సి ఉంటుంది. అనంతరం ప్రాజెక్టుల ప్రదర్శనకు సంబంధించి తమ రిపోర్టులను చక్కగా వివరించిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి వీఎస్ సుబ్బారావు ప్రశంస పత్రాలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ దోహదపడుతుందన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు అక్కడ కూడా ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలన్నారు. కార్యక్రమంలో ఆప్‌కాస్ట్ జిల్లా కోఆర్డినేటర్ టి.రమేష్, అకడమిక్ కోఆర్డినేటర్ బి.తిరుపతయ్య, కె.రాము, ఎన్.నాగేశ్వరరావు, పీవీ రమణయ్య, సీహెచ్ వాణి పాల్గొన్నారు. టి.భిక్షాల్‌రెడ్డి, ఆర్.జగన్నాథరావు, ఆర్.హరిరామజోగయ్య, ఎం.అనీల్‌రెడ్డి, వీ.వాసుదేవమూర్తి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

| రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రాజెక్టుల వివరాలు | |
|---|---|
| విద్యార్థి పేరు | రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రాజెక్టు |
| వైవీటి చంద్రిక, మార్కాపురం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల | ప్రజెన్స్ ఆఫ్ ఎర్త్‌వామ్స్ ఇన్ సాయిల్ యూజ్ యాస్ ఇండికేటర్ |
| పి.నందిని, జెడ్పీహెచ్‌ఎస్, ఈదుమూడి | సొగసు చూడతరమా |
| టి.నవ్య, జెడ్పీహెచ్‌ఎస్, అంబవరం | సేవ్ మైలచర్ల ఫ్రం నాటుసారా |
| ఎం.లీనాజెస్సీ, జెడ్పీహెచ్‌ఎస్, జమ్ములపాలెం | ఉయ్ సో ఉయ్ గ్రో |
| డి.సాత్విక్, జెడ్పీహెచ్‌ఎస్, మంగమూరు | క్యారీ ఏ బ్యాగ్ బట్ నాట్ క్యారీబ్యాగ్ |
| జి.సహస్ర, జెడ్పీహెచ్‌ఎస్ పేర్నమిట్ట | ఎకో ఫ్రెండ్లీ ఫ్లెక్సీ బ్యానర్ |
| టి.బ్రహ్మేంద్రచౌదరి, జెడ్పీహెచ్‌ఎస్, అమ్మనబ్రోలు | మల్టీపర్పస్ ఆఫ్ బృంగరాజ్ |

## 14న ఐటీఐ కళాశాలలో జాబ్ మేళా

**ఒంగోలు టౌన్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రభుత్వ బాలుర ఐటీఐ కళాశాలల ఆధ్వర్యంలో ఈ నెల 14న ఒంగోలులోని ఐటీఐ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆర్.లోకనాథం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అరవిందో ఫార్మా, హెటిరో డ్రగ్స్, షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ ప్రైవేటు లిమిటెడ్, పయనీర్ మహేంద్ర, ఆస్ట్రో టెక్ స్టీల్స్ ప్రైవేటు లిమిటెడ్, తోషిబా, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్ సంస్థల్లోని వివిధ ఖాళీలను భర్తీ చేయడానికి గాను అప్రెంటిస్ షిప్ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసు కలిగి 10వ తరగతి, ఇంటర్మీడియెట్, డిప్లొమా, డిగ్రీ, బీటెక్ ఆపై చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులు ఆధార్ కార్డు, విద్యార్హతలతో కూడిన జిరాక్స్ కాపీలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.12 వేల నుంచి రూ.18 వేల వరకు వేతనం ఇస్తారన్నారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.12 నుంచి రూ.18 వేల వేతనం ఇస్తారన్నారు. పూర్తి వివరాలకు 7989244381కు ఫోన్ ద్వారా సంప్రదించాలని కోరారు.

## కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు



మీడియాతో మాట్లాడుతున్న బి.సుధాకర్

**ఒంగోలు:** కార్తీక మాసం సందర్భంగా శైవక్షేత్రాలకు చేరుకునే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణాశాఖ అధికారి బి.సుధాకర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన తన చాంబరులో వివరాలను మీడియాకు వెల్లడించారు. కార్తీక సోమవారం రోజు ఐదు ప్రముఖ శైవ క్షేత్రాలైన అమరారామం (అమరావతి), సోమేశ్వరరామం (భీమవరం), క్షీరారామం (పాలకొల్లు), భీమేశ్వరరామం (ద్రాక్షారామం), కుమారారామం (సామర్లకోట)లోని క్షేత్రాలను దర్శించుకునే వీలుగా ఈ ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్నారు. ఈనెల 19, 26, డిసెంబర్ 3, 10 తేదీల్లో రాత్రి 9 గంటలకు బస్సు బయలుదేరుతుందని, తిరిగి మంగళవారం ఉదయం ఒంగోలుకు చేరుతుందన్నారు. ఒక్కొక్కరికి చార్జీ రూ.2 వేలుగా నిర్ణయిస్తారన్నారు. అరుణాచల క్షేత్రాన్ని దర్శించుకునేందుకు ప్రతి ఆదివారం ఆర్టీసీ ప్రధాన బస్టాండ్ నుంచి బస్సు నడుపుతున్నామన్నారు. ఈనెల 19, 26, డిసెంబర్ 3, 10 తేదీల్లో ఉదయం ఆరు గంటలకు ఒంగోలు బస్టాండు నుంచి బస్సు బయల్దేరుతుందని, తిరుత్తణి, శివకంచి, విష్ణుకంచి, తిరువణ్ణామలై (అరుణాచలం), కాణిపాకం శైవక్షేత్రాల దర్శనం తరువాత మరుసటిరోజు సోమవారం రాత్రి 10 గంటలకు బస్సు ఒంగోలు బస్టాండుకు చేరుకుంటుందన్నారు. ఈ ప్రత్యేక బస్సులకు ఆర్టీసీ బస్టాండుతోపాటు సమీప ఆథరైజ్డ్ ఏజెంట్ల వద్ద, ఆన్‌లైన్ ద్వారా కూడా భక్తులు టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చని చెప్పారు. శబరిమలకు వెళ్లే అయ్యప్పస్వాములకు ఆర్టీసీ నుంచి ప్రతి ఏటా టూర్ ప్యాకేజి, అద్దె ప్రాతిపదికన బస్సులు నడుపుతున్నామన్నారు. ఈ ఏడాది నవంబర్, డిసెంబర్, జనవరి నెలల్లో టూర్ ప్యాకేజీ బస్సులు నడుపుతామన్నారు. మొత్తం బస్సు లేదా విడివిడిగా టికెట్లు బుక్ చేసుకోవచ్చని సూచించారు. సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్, అల్ట్రా పల్లెవెలుగు బస్సులు అందుబాటులో ఉంటాయని పూర్తి వివరాలకు ఆయా డిపోల ఆర్టీసీ విచారణ కేంద్రాలను లేదా డిపో మేనేజర్లను సంప్రదించవచ్చన్నారు. అదే విధంగా ఆర్టీసీ సేవలను మరింత మెరుగ్గా ప్రయాణికులకు అందించేందుకు ప్రతి నెలా 10వ తేదీ డిపో స్థాయిలో డయల్ యువర్ డీఎం, 20వ తేదీ జిల్లా ప్రజా రవాణా అధికారి స్థాయిలో డయల్ యువర్ డీపీటీవో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మెరుగైన రవాణా కల్పించేందుకు సహకరించాలని జిల్లా ప్రజా రవాణా అధికారి బి.సుధాకర్ తెలిపారు.



మార్కాపురం 5వ వార్డులో సంక్షేమ పథకాల వివరాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



దర్శి మండలం బండివెలిగండ్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి




టంగుటూరు సచివాలయం2లో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

"ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో నిర్వహించారు. ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఆయా సచివాలయాల పరిధిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఎంత మేర లబ్ధి చేకూరిందో తెలిపే బోర్డులను ఆవిష్కరించారు. ప్రజలకు అవగాహన కల్పించేలా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

- సాక్షి నెట్‌వర్క్

## ఆరోగ్యకరమైన పొగనారును ఎంచుకోవాలి

- పొగాకు బోర్డు ఆర్ఎం లక్ష్మణరావు



పొగనారు మళ్లను పరిశీలిస్తున్న పొగాకు బోర్డు ఆర్ఎం లక్ష్మణరావు

**ఒంగోలు సెంట్రల్:** పొగాకు సాగు చేసే రైతులు మొదటగా ఆరోగ్యకరమైన పొగనారును ఎంపిక చేసుకుని నాటాలని పొగాకు బోర్డు ఆర్ఎం లక్ష్మణరావు కోరారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో నాటుతున్న పొగనాట్లను, పొగనారు క్షేత్రాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులు ముమ్మరంగా పొగనాట్లు సాగిస్తున్నారని చెప్పారు. ఇప్పటికే 25 వేల ఎకరాల్లో పొగనాట్లు పూర్తయ్యాయన్నారు. ఒంగోలు రీజియన్ పరిధిలో 26,600 మంది రైతులకు 20,200 బ్యారన్‌లలో 1,25,687 ఎకరాల్లో అధికారిక ఉత్పత్తి పరిమాణం 77 మి.కేజీలుగా ప్రస్తుతం నిర్ణయించినట్లు చెప్పారు. రైతులు వ్యవసాయ ఖర్చులు తగ్గించుకుని నాణ్యమైన పొగాకు ఉత్పత్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో వేలం నిర్వహణాధికారులు శ్రీనివాసరావు, రామకృష్ణ, జేతులసి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యామండలి పరీక్షల నియంత్రణాధికారిగా ఆర్జేడీ



ఆర్జేడీ సుబ్బారావు

**ఒంగోలు:** ఇంటర్మీడియెట్ విద్య జోన్ 3 ఆర్‌జేడీ వీవీ సుబ్బారావు ఇంటర్ విద్యామండలి పరీక్షల నియంత్రణ అధికారిగా నియమిస్తూ బోర్డు కార్యదర్శి సౌరభ్ గౌరి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన శుక్రవారం తాడేపల్లిలోని బోర్డు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. జూనియర్ లెక్చరర్‌గా, కళాశాల ప్రధానాచార్యులుగా, జిల్లా ఆర్ఐవోగా ఆయన ప్రకాశం జిల్లాలో గతంలో పనిచేశారు. ఆయన అనుభవం, పనితీరును ప్రామాణికంగా తీసుకున్న ఇంటర్‌బోర్డు కార్యదర్శి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రకాశం జిల్లా ప్రభుత్వ కాంట్రాక్టు లెక్చరర్ల జేఏసీ అధ్యక్షులు కుమ్మరకుంట సురేష్, పి.మాధవరావు, ఆర్‌సీహెచ్ రంగయ్య, బీవీ కాశీరత్నం, ఎస్ కృష్ణయ్య, గల్లా ప్రభాకర్ తదితరులు అభినందనలు తెలిపారు.

# ఆంజనేయస్వామి గుడిలో చోరీ


చోరీ అయిన ఆంజనేయస్వామి ఆలయం

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలం చిన్నవెంకన్నపాలెం గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున ఆంజనేయస్వామి గుడిలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. సుమారు లక్ష రూపాయల విలువైన స్వామివారి వెండి తొడుగులు చోరీ అయ్యాయి. ఎస్సై వై.నాగరాజు కథనం ప్రకారం.. చిన్నవెంకన్నపాలెం గ్రామంలో రోడ్డు పక్కన వుండే ఆలయంలో ఇనుప తలుపు గడులను రంపపు బ్లేడ్‌తో కోసి దొంగలు లోపలికి ప్రవేశించారు. స్వామి వారి గద, కొండ, తోకకు ఏర్పాటు చేసిన వెండి తొడుగులతోపాటు వెండి శటారును అపహరించారు. స్వామి వారి వెండి కిరీటాన్ని తీసుకెళ్తూ గుడి సమీపంలో పడేశారు. వీటి బరువు సుమారు ఒకటిన్నర కేజీ ఉంటుంది. ఆలయంలోని చిన్న స్టీలు హుండీని కూడా పగలగొట్టి సుమారు రూ.500 కాజేశారు. గ్రామ నాయకులు రాఘవేంద్రశర్మ, ఆలయ నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. క్లూస్ టీమ్‌ను రప్పించి వేలిముద్రలు సేకరించారు.



# జగన్ మళ్లీ రావాలనేది ప్రజల ఆకాంక్ష

- సంక్షేమ పథకాలతో పేదల ముఖంలో చిరునవ్వు
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ


చీమకుర్తి గాంధీనగర్‌లో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

చీమకుర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో పేదల ముఖంలో చిరునవ్వులు కనిపిస్తున్నాయని, అందుకే ప్రజలంతా మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని కోరుకుంటున్నారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. శుక్రవారం చీమకుర్తిలోని గాంధీనగర్, కూనంనేనివారిపాలెం సచివాలయాల పరిధిలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా గత నాలుగున్నరేళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అందిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. గాంధీనగర్ సచివాలయం పరిధిలో 5,853 మంది లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా రూ.23 కోట్లు జమయ్యాయని వెల్లడించారు. అనంతరం గాంధీనగర్‌లో 1450 మందికి ఆయుష్మాన్ భారత్ కార్డులను అందించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ బాపతు వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, వైస్ చైర్మన్ నలమల మాణిక్యం, కౌన్సిలర్లు కంజుల ప్రతాప్‌రెడ్డి, పత్తి కోటేశ్వరరావు, సోమా శేషాద్రి, జేసీఎస్ కన్వీనర్లు మంచా హరికృష్ణ, కమిషనర్ షేక్ ఫజులుల్లా పాల్గొన్నారు. కేవీపాలెంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, రూరల్ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, జేసీఎస్ కన్వీనర్ చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# 14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు


గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలు మెట్రో: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్, కరపత్రం, బ్రోచర్‌ను శుక్రవారం టంగుటూరులో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రంథాలయాల్లో చదువుకుని ఎంతో మంది ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. విజ్ఞాన సముపార్జనకు కేంద్రాలైన గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో జిల్లా అధికారులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి మాట్లాడుతూ.. వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో విద్యార్థులు, పాఠకులకు వివిధ రకాల పోటీలు, విజ్ఞానవంతమైన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఒంగోలులోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించనున్న పోటీల వివరాలను ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి తెలియజేశారు. 14న చిత్రలేఖనం, డ్యాన్స్, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, 15న వ్యాసరచన, పాటల పోటీలు, 16 వక్తృత్వ పోటీ, 17 క్విజ్ పోటీ, 18 స్టూడెంట్స్ టాలెంట్ షో, 19న ముగ్గుల పోటీ, మ్యూజికల్ చైర్స్ 20న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జేసీ కె.శ్రీనివాసులు, జీఎస్‌డబ్ల్యుఎస్ జిల్లా అధికారి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## అగ్రహారం రైల్వే గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు

ఒంగోలు: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి చొరవతో ఒంగోలు నర్సాపురం అగ్రహారం రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణానికి గతిశక్తి రైల్వే అధికారులు టెండర్లు పిలిచారు. లెవల్ క్రాసింగ్ 207 వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి ప్రాథమిక చర్యలు పూర్తయ్యాయని, అండర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి టెండర్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఇటీవల విజయవాడలోని గతిశక్తి చీఫ్ ఇంజినీర్, దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్‌లను కోరారు. ఈ నేపథ్యంలో విజయవాడ రైల్వే డివిజన్ గతిశక్తి అధికారులు స్పందించి అండర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.21 కోట్లతో టెండర్ పిలిచారు. డిసెంబర్ 1వ తేదీ చివరితేదీగా పేర్కొన్నారు. టెండరు ప్రక్రియ పూర్తికాగానే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని రైల్వే అధికారులు ప్రకటించడంపై ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా విజయ


విజయ


అనంతలక్ష్మి

ఒంగోలు టౌన్: ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎం.విజయ, అనంతలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక లింగయ్య భవనంలో మహిళా సమాఖ్య జిల్లా మహాసభను శుక్రవారం నిర్వహించారు. కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా కె.శాంతిలత, కోశాధికారిగా మల్లీశ్వరితో పాటు ముగ్గురు ఉపాధ్యక్షులు, ముగ్గురు సహాయ కార్యదర్శులు సహా 39 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.



# సమస్యలకు సత్వర పరిష్కారం

- ఎస్పీ మలికాగర్గ్
- పోలీస్ గ్రీవెన్స్‌లో అర్జీల స్వీకరణ


పోలీస్ సిబ్బంది సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ మలికగర్గ్

ఒంగోలు సబర్బన్: పోలీస్ సిబ్బంది వృత్తి పరమైన సమస్యలు ఏమైనా ఉంటే స్వయంగా తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ మలికాగర్గ్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది నేరుగా ఎస్పీని కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. వ్యక్తిగత సమస్యలతో పాటు బదిలీలు, హెచ్ఆర్ఏ తదితర సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకొచ్చారు. సిబ్బందితో ముఖాముఖి మాట్లాడిన ఎస్పీ.. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. అర్జీలను సంబంధిత విభాగాల అధికారులకు పంపి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఐసీసీఆర్ సీఐ దుర్గా ప్రసాద్, స్పందన ఎస్సై శ్రీనివాసరావుతోపాటు డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

# సహకార వారోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


అఖిల భారత సహకార వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: 70వ అఖిల భారత సహకార వారోత్సవాల వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ప్రకాశం భవనంలో కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర పథకాల అమలుపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనలో సహకార రంగాల పాత్ర ఎంతో ముఖ్యమైందన్నారు. జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, డీసీఓ రాజశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సమస్యలు స్థానికంగానే పరిష్కరించాలి

- కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్
- టంగుటూరులో 'జగనన్నకు చెబుదాం' స్పందన


అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

టంగుటూరు: ప్రజల సమస్యలు స్థానికంగానే పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం టంగుటూరులోని సీవీఆర్ కళ్యాణ మండపంలో 'జగనన్నకు చెబుదాం' స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. స్పందన కార్యక్రమానికి వివిధ సమస్యలపై 67 అర్జీలు వచ్చాయన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలను సహేతుకంగా, సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపలేని పక్షంలో అందుకుగల కారణాలను కూడా అర్జీదారులకు వివరించాలని స్పష్టం చేశారు. అర్జీదారుల్లో సంతృప్త స్థాయి పెరిగేలా పిటీషన్లను పరిష్కరించాలని దిశా నిర్దేశం చేశారు. జయవరం పంచాయతీలో పనిచేస్తున్న క్లాప్ మిత్రలు, పంచాయతీ కార్మికులు, రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేక ఇబ్బంది పడుతున్నట్లు ఆ గ్రామ సర్పంచి మల్లవరపు పేరమ్మ వినతిపత్రం అందించారు. అలాగే టంగుటూరు గ్రామంలో ప్రభుత్వం జారీ చేసిన ఈనాం భూమి మొత్తం 11 ఎకరాల పైగా ఉందని, అందులో ఆక్రమణలు తొలగించి మాదిగ ఈనాం యాక్టును అమలుచేయాలని జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కార్యదర్శి బక్కా తిరుమలరావు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జేసీ శ్రీనివాసరావు, ఆర్డీఓ విశ్వేశ్వరరావు, ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, ఎంపీడీఓ రత్నజ్యోతి, తహసీల్దార్ సంజీవరావు, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రాచర్ల: మండలంలోని రాచర్ల ఫారం గ్రామ సమీపంలోని ఈ 5న రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో గాయపడిన అనుములపల్లె వాసి బి.రంగనాయకులు(54) శుక్రవారం మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ఆయనను మెరుగైన వైద్యం కోసం గుంటూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 7 గంటలకు మృతి చెందినట్లు పోలీసులకు సమాచారం అందింది. మృతుడికి భార్య రాజ్యలక్ష్మితో పాటు ముగ్గురు కుమారులు ఉన్నారు. రంగనాయకులు అనుములపల్లె గ్రామంలో జీవనరంగ ఫొటో స్టూడియో నిర్వహించేవారు. ప్రమాదంలో గాయపడిన మరో వ్యక్తి సంపత్‌కుమార్ కర్నూలు ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నట్లు ఎస్సై జి.కృష్ణపావని తెలిపారు.

# బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి


సంఘటనా స్థలంలో మృతదేహం

కంభం: ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన శుక్రవారం కంభం మండలంలోని యర్రబాలెం గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. వివరాలు.. బేస్తవారిపేట మండలం చిన్న ఓబినేనిపల్లికి చెందిన రంజిత్ రెడ్డి(39) కాలువపల్లెలోని అత్తగారింటికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. ఈ క్రమంలో యర్రబాలెం గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE (EXCISE COURT) JUDGE AT SANGAREDDY
I.A.No.368 OF 2022
IN
O.S.No.596 OF 2022

Between
Bakthula Yadagiri & others
Represented by their GPA
Holder Gyara Ramesh Babu ...Petitioners/Plaintiffs

NOTICE

1) Chedalavada Ravindra Babu, S/o Ch. Adeiah, Aged: 53 yrs, Occ: Business, R/o H.No.3-54B, Mangamur (V), S.N.Padu Mandal, Prakasham District, A.P. ...Respondent/Defendant No.7

Please take notice that, the plaintiffs have filed the suit for declaration and cancellation of registered sale deed bearing documents No. 29675/2006, dated 05-12-2006, 30483/2006 dated 15-12-2006, 30484/2006 dated 15-12-2006 registered AGPA doc No. 4557/2007 dated 17-02-2007, registered sale deed doc No.6014/2009 dated 22-07-2009 and 12690 /2015 dated 20-07-2015 as null and void not binding rectification of entries in revenue records and perpetual injunction vide I.A.No.368 of 2022 In O.S. No.596 of 2022 for Respondent No.7 notices was not served. Hence the Hon'ble court order for publication of order and appearance dated 22-11-2023 at 10:30 A.M other wise the court will decide the matter on merits.

//BY ORDER OF THE COURT//
MD. NIZAMUDDIN,
VENKATA RAMANA REDDY
Advocates
Plot No.661, Krushi, Defence Colony, Patancheru Town & Mandal, Sangareddy, T.S.
Cell: 9666310409

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE (EXCISE COURT) JUDGE AT SANGAREDDY
O.S.No. 596 OF 2022

Between
Bakthula Yadagiri & others
Represented by their GPA
Holder Gyara Ramesh Babu ... Petitioners/Plaintiffs

To.
1) Chedalavada Ravindra Babu, S/o Ch. Adeiah, Aged: 53 yrs, Occ: Business, R/o H.No.3-54B, Mangamur (V), S.N.Padu Mandal, Prakasham District, A.P. ...(Respondent/Defendant No.7)

Take notice that, the above suit for declaration and cancellation of registered sale deed bearing documents No.29675/2006, dated 05-12-2006, 30483/2006 dated 15-12-2006, 30484/ 2006 dated 15-12-2006 registered AGPA doc No.4557/2007 dated 17-02-2007, registered sale deed doc No. 6014/2009 dated 22-07-2009 and 12690/2015 dated 20-07-2015 as null and void not binding rectification of entries in revenue records and perpetual injunction vide O.S.No. 596 of 2022 stands posted to 22-11-2023 at 10.30 a.m., for your appearance before the Hon'ble III Addl. Junior Civil Judge (Excise Court) at Sangareddy. In default of your appearance on that day the matter will be heard ex-parte and decided accordingly.

//BY ORDER OF THE COURT//
MD. NIZAMUDDIN,
VENKATA RAMANA REDDY
Advocates
Plot No.661, Krushi, Defence Colony, Patancheru Town & Mandal, Sangareddy, T.S.
Cell: 9666310409

## శ్రీ వల్లూరమ్మ వారి దేవస్థానము

వల్లూరు గ్రామం, టంగుటూరు మం, ప్రకాశం జిల్లా.
(చీరలు, రవికగుడ్డలు ప్రోగుచేసుకొను హక్కునకు)

### టెండరు-కం-బహిరంగ వేలము ప్రకటన

ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, వల్లూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లూరమ్మ వారికి భక్తులచే సమర్పించబడు చీరలు, రవికగుడ్డలు వసూలు చేసుకొను హక్కునకు (తేది.25-12-2023 నుండి 24-12-2024 వరకు 1 సంవత్సరం మాత్రమే) తేది.20-11-2023 ఉదయం గం॥11లకు శ్రీ వల్లూరమ్మ వారి దేవస్థానము వల్లూరు నందు దేవాదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో బహిరంగవేలము నిర్వహించబడును.

| వ. నెం. | పాటకు పెట్టబడు ఐటము వివరములు | పాటకు ముందు చెల్లించవలసిన ధరావత్తు |
|---|---|---|
| 1. | భక్తులచే సమర్పించబడు చీరలు, రవికగుడ్డలు వసూలు చేసుకొను హక్కు | రూ.50,000.00 |

పాట షరతులు: కారణము తెలుపకనే పాటలను నిలిపివేయుటకు గాని, పాట రద్దు చేయుటకు గాని కార్యనిర్వహణాధికారికి అధికారము కలదు. మిగిలిన షరతులకు, వివరములకు కార్యాలయము పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును.

వల్లూరు
తేది.06-11-2023
చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి
కార్యనిర్వహణాధికారి
సెల్: 98859 61969, 7013429148

## సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ ONE SITTING : 10th, 12th, B.A., B.Com, B.Sc., PG, B.Ed., Engineering, Pharmacy, Nursing, Agri, VET. From Recog. Universities (For Discont. /Drop out) Exam in Nov/Dec. WES / IQAS / EMBASSY Attestation will be done Cont: ✆ : 73383 76874 [R-142]

Real Estate

PLOT FOR SALE

■ దొర్నాల గ్రామ పంచాయతీలో హస్నాబాద్ దగ్గర రాఘవేంద్ర వెంచర్ల 60చ॥గ॥ తూర్పు, దక్షిణ కార్నర్ ప్లాట్ నెం.238 అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్ కలదు. సంప్ర॥ 7989863750 [G-785977]

LAND FOR SALE

■ కొత్తపట్నం రోడ్‌లో అబ్బూరి కుంటకు సమీపంలో 115 మరియు 25 గదుల స్థలం అమ్మకమునకు కలదు. ✆ 98853 15403 [OA-165]

Services

MARRIAGE SERVICES

■ క్రైస్తవ, హిందూ మాలల వివాహ పరిచయ వేదిక. 11-11-2023, 2వ శనివారం ఉ॥ 10 నుండి మ॥ 2 గం॥ వరకు డా॥ బి.ఆర్. అంబేద్కర్ భవన్, ప్రకాశం భవన్ దగ్గర, ట్రంక్ రోడ్, ఒంగోలు. కళ్యాణమాల. ✆ 94412 41468 [B-1206235]

Wanted

■ పయనీర్ హోండా షోరూమ్స్ – ఒంగోలు చీమకుర్తి, కందుకూరు, మార్కాపురం బ్రాంచ్‌లలో స్పేర్స్ విభాగంలో కంప్యూటర్ ఆపరేటర్స్ (M/F), టెలీకాలర్స్, హెల్పర్స్ సేల్స్ నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సర్వీస్ నందు మెకానిక్స్, సూపర్‌వైజర్స్ కావలెను. ✆ 97054 61160, 80963 76707 [OA-167]

■ ప్రముఖ 2 వీలర్ ఫైనాన్స్ కంపెనీలో ఒంగోలు మరియు సబ్ బ్రాంచ్‌లందు పనిచేయుటకు కలెక్షన్ – ఏజెంట్స్ (DRA సర్టిఫికేట్ కలవారికి ప్రాధాన్యత) మరియు మార్కెటింగ్ ఏజెంట్స్ కావలెను. Q: 10th / ఆపైన. సంప్ర॥ ✆ 70329 87266, 80081 46515, 99594 52099 [O-191962]

■ శ్రీ మేఘన మెడికల్స్ ఒంగోలు నందు పనిచేయుటకు సూపర్‌వైజర్స్, క్యాషియర్, సేల్స్ బాయ్స్ & సేల్స్ గర్ల్స్ కావలెను. Time : 9 AM to 9PM సంప్ర॥ ✆ 99494 21128 [O-192004]

■ రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు నందు పనిచేయుటకు GNM పూర్తిచేసి రెండు సంవత్సరాల అనుభవం కలిగిన నర్సు మరియు BSc లేదా MSW పూర్తిచేసిన వారు ఫీల్డ్ స్టాఫ్‌గా కావలెను. ✆ 91547 73116 [OA-166]

■ ఒంగోలు కర్నూలురోడ్డులోని షా శానిటరీ వేర్‌లో పనిచేయుటకు ఎంప్లాయిస్ (లేడీస్ / జెంట్స్) కావలెను. జీతం : 12000/– సంప్ర॥ ✆ 98491 96808 [OA-164]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221866]

■ మా ఆఫీసు న్యూ బ్రాంచ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్‌టైమ్ వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. 9177736926 [M-1221913]

■ అద్భుత అవకాశం Hydలో గల ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఫిక్స్డ్ సాలరీ +కమీషన్ +ఇన్సెంటివ్స్ + రూమ్ + భోజనం ఉచితం 10th, ఇంటర్, డిగ్రీ పాస్ ఫెయిల్ సంప్రదించండి. Ph: 7989371766/ 7013191934 [H-193327]

■ Free Man Power Service మీ అర్హతకు తగిన జాబ్స్ కొరకు సంప్రదించగలరు. ప్రమోటర్స్ M/F కావలెను. Hapy Jobs, వాట్సాప్. Ph: 6309894919 [H.788208]

■ Wanted Pre Primary Mother Teachers English, Maths, Physics, Chemistry and Primary Incharges, Qul: Degree, MBA, B.Tech. 8977095919 [G-801041]

వివరాలకు సంప్రదించండి :
క్లాసిఫైడ్స్ :
ఒంగోలు
90102 02856
90102 02762

**గమనిక**
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



## సౌత్‌జోన్ జట్టులో త్రిష

సీనియర్ మహిళల ఇంటర్ జోనల్ టి20 క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే సౌత్‌జోన్ జట్టును ప్రకటించారు. 15 మంది సభ్యులతో కూడిన ఈ జట్టులో హైదరాబాద్ నుంచి గొంగడి త్రిష, భోగి శ్రావణి... ఆంధ్ర నుంచి బారెడ్డి అనూష, ఎస్.అనూష, నీరగట్టు అనూష ఎంపికయ్యారు. ఈ టోర్నీ ఈనెల 24 నుంచి డిసెంబర్ 4 వరకు లక్నోలో జరుగుతుంది. హైదరాబాద్‌కు చెందిన 17 ఏళ్ల త్రిష ఈ ఏడాది అండర్-19 మహిళల ప్రపంచకప్ సాధించిన భారత జట్టులో సభ్యురాలిగా ఉంది.



## సెమీఫైనల్లో సుమిత్

హెల్సింకి ఓపెన్ ఏటీపీ చాలెంజర్-125 టెన్నిస్ టోర్నీలో భారత నంబర్‌వన్ సుమిత్ నగాల్ సెమీఫైనల్లోకి ప్రవేశించాడు. ప్రపంచ 69వ ర్యాంకర్ ఎమిల్ రుసువోరి (ఫిన్‌లాండ్)తో శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 169వ ర్యాంకర్ సుమిత్ తొలి సెట్‌ను 6-3తో గెలిచి, రెండో సెట్‌లో 3-1తో ఆధిక్యంలోకి వెళ్లాడు. ఈ దశలో ఎమిల్ గాయం కారణంగా వైదొలగడంతో సుమిత్‌ను విజేతగా ప్రకటించారు. నేడు జరిగే సెమీఫైనల్లో ఇటలీ ప్లేయర్ స్టెఫానో ట్రవాగ్లియాతో సుమిత్ ఆడతాడు.

# ఇరుగు దిష్టి... పొరుగు దిష్టి...

### రచిన్‌కు దిష్టి తీసిన అమ్మమ్మ



**సాక్షి, బెంగళూరు:** వన్డే ప్రపంచకప్‌లో సంచలన ప్రదర్శన కనబరుస్తున్న న్యూజిలాండ్ క్రికెటర్ రచిన్ రవీంద్ర భారత సంతతికి చెందిన వాడని తెలిసిందే. రచిన్ కన్నడిగుడు. ఇప్పటికీ అతని మూలాలు బెంగళూరుతో ముడిపడే ఉన్నాయి. అందుకే శ్రీలంకతో మ్యాచ్ ముగియగానే రచిన్ అమ్మమ్మ ఇంటికి వెళ్లాడు. తన మనవడు పుట్టింది విదేశంలో అయినా స్వదేశీ అలవాట్లు, సంప్రదాయాలు బాగా తెలిసిన పెద్దావిడ (అమ్మమ్మ) తన ఇంటికి రాగానే రచిన్‌ను సోఫాలో కూర్చోబెట్టి దిష్టి తీసింది. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరలవుతోంది. కివీస్‌లో స్థిరపడిన రచిన్ తల్లిదండ్రులు దీప, రవి కృష్ణమూర్తి బెంగళూరు వాసులు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అయిన రవి వృత్తిరీత్యా 1990లో కివీస్‌కు వలస వెళ్లగా... 1999లో వెల్లింగ్టన్‌లో రచిన్ జన్మించాడు. రవి కృష్ణమూర్తికి క్రికెట్ అంటే ఇష్టం. భారత దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్‌లంటే అభిమానం. అందువల్లే తన కుమారుడికి వారిద్దరి పేర్లు కలిపి పెట్టారు. తనకిష్టమైన క్రికెట్‌లో బ్యాటర్‌ను చేశాడు.

## రచిన్‌కు ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ద మంత్' అవార్డు



**దుబాయ్:** రచిన్ రవీంద్ర ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ద మంత్' అవార్డుకు ఎంపికయ్యాడు. ప్రస్తుత వరల్డ్‌కప్‌లో రచిన్ అత్యధిక పరుగులు (565) చేసిన రెండో బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. లీగ్ దశలో మొత్తం 9 మ్యాచ్‌లాడిన ఈ కివీస్ ఓపెనర్ 3 శతకాలు, 2 అర్ధసెంచరీలు సాధించాడు. న్యూజిలాండ్ సెమీస్ చేరడంలో కీలక భూమిక పోషించాడు. ఈ నిలకడైన ప్రదర్శనే అతనికి ఐసీసీ అవార్డుకు ఎంపిక చేసింది. రేసులో ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు చేసిన దక్షిణాఫ్రికా ఓపెనర్ డికాక్ (591), భారత సీమర్ బుమ్రా (15 వికెట్లు) ఉన్నప్పటికీ అవార్డు మాత్రం రచిన్‌నే వరించింది. 2021 జనవరి నుంచి ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ద మంత్' అవార్డులు ఇస్తోంది. రచిన్‌కంటే ముందు న్యూజిలాండ్ నుంచి డెవాన్ కాన్వే (2021–జూన్), ఎజాజ్ పటేల్ (2021–డిసెంబర్) ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ద మంత్' అవార్డులు గెల్చుకున్నారు.

# శ్రీలంక క్రికెట్ బోర్డు సస్పెండ్

### ఐసీసీ నిర్ణయం

**దుబాయ్:** శ్రీలంక క్రికెట్ బోర్డు వ్యవహారాల్లో ప్రభుత్వ జోక్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) కఠిన నిర్ణయం తీసుకుంది. శ్రీలంక క్రికెట్ బోర్డు సభ్యత్వాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు... ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని శుక్రవారం ఐసీసీ ప్రకటించింది. ఈనెల 21న ఐసీసీ బోర్డు సమావేశం జరుగుతుందని, ఆ తర్వాతే శ్రీలంక బోర్డు భవిష్యత్ కార్యాచరణపై స్పష్టత వస్తుందని ఐసీసీ తెలిపింది. భారత్‌లో జరుగుతున్న వన్డే ప్రపంచకప్‌లో శ్రీలంక నిరాశాజనక ప్రదర్శన చేసింది. ఆడిన తొమ్మిది మ్యాచ్‌ల్లో కేవలం రెండింటిలో మాత్రమే గెలిచింది. దాంతో శ్రీలంక జట్టు ఆటతీరుపై ఆ దేశ ప్రభుత్వ క్రీడా మంత్రి రోషన్ రణసింఘే ఆగ్రహం వ్యక్తం చేస్తూ శ్రీలంక క్రికెట్ బోర్డును రద్దు చేశారు. మాజీ కెప్టెన్ అర్జున రణతుంగ నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన తాత్కాలిక కమిటీని నియమించారు. అయితే ఈ నిర్ణయంపై బోర్డు కోర్టుకు వెళ్లింది. ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టిన కోర్టు క్రికెట్ బోర్డును పునర్నియమించింది. జింబాబ్వే (2021) తర్వాత ఐసీసీ ద్వారా సస్పెన్షన్‌కు గురైన రెండో పూర్తిస్థాయి సభ్యత్వ దేశం శ్రీలంక కావడం గమనార్హం.

# దర్జాగా దక్షిణాఫ్రికా గెలుపు

- ఐదు వికెట్ల తేడాతో సఫారీ విక్టరీ
- రాణించిన కొయెట్జీ, డసెన్
- ప్రపంచకప్‌ను ఓటమితో ముగించిన అఫ్గానిస్తాన్
- అజ్మతుల్లా పోరాటం వృథా


డసెన్

**అహ్మదాబాద్:** ఈ వన్డే వరల్డ్‌కప్‌లో అందరినీ ఆకట్టుకున్న అఫ్గానిస్తాన్ పోరాటం చివరకు పరాజయంతో ముగిసింది. ఇది వరకే సెమీఫైనల్ చేరిన దక్షిణాఫ్రికా ఆఖరి లీగ్ మ్యాచ్‌లో అఫ్గానిస్తాన్‌పై ఐదు వికెట్ల తేడాతో గెలిచి ఈనెల 16న కోల్‌కతాలో ఆ్రస్టేలియాతో జరిగే రెండో సెమీఫైనల్ పోరులో పూర్తి విశ్వాసంతో బరిలోకి దిగనుంది. నిర్ణీత తొమ్మిది లీగ్ మ్యాచ్‌లను పూర్తి చేసుకున్న దక్షిణాఫ్రికా ఏడో విజయంతో 14 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. అసాధ్యమైన సమీకరణంతో సెమీఫైనల్ ఆశలు వదులుకున్న అఫ్గానిస్తాన్ ఈ మెగా ఈవెంట్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్‌తోపాటు మాజీ విశ్వవిజేతలు పాకిస్తాన్, శ్రీలంకలను ఓడించామన్న సంతృప్తితో స్వదేశానికి వెళ్లనుంది. నరేంద్ర మోదీ స్టేడియంలో శుక్రవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అఫ్గానిస్తాన్ 50 ఓవర్లలో 244 పరుగుల వద్ద ఆలౌటైంది. అజ్మతుల్లా ఒమర్జాయ్ (107 బంతుల్లో 97 నాటౌట్; 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఒంటరి పోరాటం చేసి సెంచరీకి మూడు పరుగుల దూరంలో నిలిచాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో గెరాల్డ్ కొయెట్జీ 4, ఎన్‌గిడి, కేశవ్ మహరాజ్ చెరో 2 వికెట్లు తీశారు. అనంతరం సునాయాస లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా 47.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 247 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' వాన్‌డర్ డసెన్ (95 బంతుల్లో 76 నాటౌట్; 6 ఫోర్లు, 1 సిక్స్) అజేయంగా నిలిచి గెలిపించాడు. అఫ్గాన్ బౌలర్లలో రషీద్ ఖాన్, మొహమ్మద్ నబీ చెరో 2 వికెట్లు తీశారు.

**ఒమర్జాయ్ ఒంటరిగా...**

ఓపెనర్లు ఇబ్రహీమ్ జద్రాన్ (15), రహ్మానుల్లా గుర్బాజ్ (22 బంతుల్లో 25; 3 ఫోర్లు, 1 సిక్స్) పెద్దగా రాణించలేదు. కెప్టెన్ హష్మతుల్లా (2) కూడా నిరాశపరచడంతో 45 పరుగులకే 3 వికెట్లను కోల్పోయిన అఫ్గాన్‌ను మిడిలార్డర్ బ్యాటర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ ఆదుకున్నాడు. 71 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. అవతలివైపు రహ్మత్ షా (46 బంతుల్లో 26; 2 ఫోర్లు), ఇక్రామ్ (12), రషీద్ ఖాన్ (14), నూర్ అహ్మద్ (32 బంతుల్లో 26; 4 ఫోర్లు) ఇలా ఏ ఒక్కరు బాధ్యతగా క్రీజులో నిలువలేకపోయినా... అజ్మతుల్లా మాత్రం కడదాకా నిలబడి ఒంటరి పోరాటం చేశాడు. శతకానికి 3 పరుగుల దూరంలో అజేయంగా నిలిచాడు. అతని పోరాటం వల్లే అఫ్గాన్ ఆ మాత్రం స్కోరు చేసింది.


ఒమర్జాయ్

### స్కోరు వివరాలు

**అఫ్గానిస్తాన్ ఇన్నింగ్స్:** గుర్బాజ్ (సి) క్లాసెన్ (బి) కేశవ్ 25; జద్రాన్ (సి) డికాక్ (బి) కొయెట్జీ 15; రహ్మత్ షా (సి) మిల్లర్ (బి) ఎన్‌గిడి 26; హష్మతుల్లా (సి) డికాక్ (బి) కేశవ్ 2; అజ్మతుల్లా ఒమర్జాయ్ (నాటౌట్) 97; ఇక్రామ్ (సి) డికాక్ (బి) కొయెట్జీ 12; నబీ (సి) డికాక్ (బి) ఎన్‌గిడి 2; రషీద్ ఖాన్ (సి) డికాక్ (బి) ఫెలుక్‌వాయో 14; నూర్ అహ్మద్ (సి) డికాక్ (బి) కొయెట్జీ 26; ముజీబ్ (సి) మార్క్‌రమ్ (బి) కొయెట్జీ 8; నవీనుల్ (రనౌట్) 2; ఎక్స్‌ట్రాలు 15; **మొత్తం (50 ఓవర్లలో ఆలౌట్) 244. వికెట్ల పతనం:** 1-41, 2-41, 3-45, 4-94, 5-112, 6-116, 7-160, 8-204, 9-226, 10-244. **బౌలింగ్:** రబడ 10-0-40-0, ఎన్‌గిడి 8.3-0-69-2, మార్క్‌రమ్ 4.3-0-25-0, కొయెట్జీ 10-1-44-4, కేశవ్ మహరాజ్ 10-1-25-2, ఫెలుక్‌వాయో 7-0-36-1.

**దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్:** డికాక్ (ఎల్బీడబ్ల్యూ) (బి) నబీ 41; బవుమా (సి) గుర్బాజ్ (బి) ముజీబ్ 23; డసెన్ (నాటౌట్) 76; మార్క్‌రమ్ (సి) నవీనుల్ (బి) రషీద్ 25; క్లాసెన్ (బి) రషీద్ ఖాన్ 10; మిల్లర్ (సి అండ్ బి) నబీ 24; ఫెలుక్‌వాయో (నాటౌట్) 39; ఎక్స్‌ట్రాలు 9; **మొత్తం (47.3 ఓవర్లలో 5 వికెట్లకు) 247. వికెట్ల పతనం:** 1-64, 2-66, 3-116, 4-139, 5-182. **బౌలింగ్:** ముజీబ్ 10-0-51-1, నవీనుల్ 6.3-0-52-0, నబీ 10-1-35-2, ఒమర్జాయ్ 1-0-8-0, రషీద్ ఖాన్ 10-1-37-2, నూర్ అహ్మద్ 9-0-49-0, రహ్మత్ షా 1-0-12-0.

**ఆదుకున్న డసెన్**

సునాయాస లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఓపెనర్లు డికాక్ (47 బంతుల్లో 41; 2 ఫోర్లు, 3 సిక్స్‌లు), కెప్టెన్ బవుమా (28 బంతుల్లో 23; 3 ఫోర్లు) తొలి వికెట్‌కు 64 పరుగులు జోడించి మంచి ఆరంభమే ఇచ్చారు. అయితే మార్క్‌రమ్ (32 బంతుల్లో 25; 1 ఫోర్, 1 సిక్స్), క్లాసెన్ (10) లాంటి కీలక బ్యాటర్లు విఫలమవడంతో 139 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగిన డసెన్... మిల్లర్ (33 బంతుల్లో 24; 1 ఫోర్, 1 సిక్స్)తో కలిసి పరిస్థితి చక్కదిద్దాడు. తర్వాత ఫెలుక్‌వాయో (37 బంతుల్లో 39 నాటౌట్; 1 ఫోర్, 3 సిక్సర్లు) ధాటిగా ఆడటంతో దక్షిణాఫ్రికా సంచలనానికి తావివ్వకుండా గెలిచింది. అబేధ్యమైన ఆరో వికెట్‌కు డసెన్, ఫెలుక్‌వాయో 65 పరుగులు జోడించారు.

### ప్రపంచకప్ పాయింట్ల పట్టిక

| జట్టు | ఆ | గె | ఓ | పా | నె.ర.రే. |
|---|---|---|---|---|---|
| భారత్ | 8 | 8 | 0 | 16 | 2.456 |
| దక్షిణాఫ్రికా | 9 | 7 | 2 | 14 | 1.261 |
| ఆస్ట్రేలియా | 8 | 6 | 2 | 12 | 0.861 |
| న్యూజిలాండ్ | 9 | 5 | 4 | 10 | 0.743 |
| పాకిస్తాన్ | 8 | 4 | 4 | 8 | 0.036 |
| అఫ్గానిస్తాన్ | 9 | 4 | 5 | 8 | -0.336 |
| ఇంగ్లండ్ | 8 | 2 | 6 | 4 | -0.885 |
| బంగ్లాదేశ్ | 8 | 2 | 6 | 4 | -1.142 |
| శ్రీలంక | 9 | 2 | 7 | 4 | -1.419 |
| నెదర్లాండ్స్ | 8 | 2 | 6 | 4 | -1.635 |

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

### ప్రపంచకప్‌లో నేడు

ఆస్ట్రేలియా X బంగ్లాదేశ్
వేదిక: పుణే
ఉదయం గం. 10:30 నుంచి

ఇంగ్లండ్ X పాకిస్తాన్
వేదిక: కోల్‌కతా

మధ్యాహ్నం 2 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, హాట్‌స్టార్ యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

## రన్నరప్ నైశిక్ రెడ్డి జోడీ



**సాక్షి, హైదరాబాద్:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య జూనియర్ సర్క్యూట్ టోర్నీలో తెలంగాణకు చెందిన గనగామ నైశిక్ రెడ్డి రన్నరప్‌గా నిలిచాడు. ఢాకాలో జరిగిన ఈ టోర్నీలో నైశిక్ రెడ్డి-ప్రబీర్ ముకేశ్ చావ్లా (భారత్) ద్వయం బాలుర డబుల్స్ విభాగం ఫైనల్లో ఓటమి చవిచూసింది. తుది పోరులో నైశిక్-ప్రబీర్ జోడీ 2-6, 3-6తో భారత్‌కే చెందిన తవీశ్ పావా-అర్ణవ్ యాదవ్ జంట చేతిలో ఓటమి పాలైంది.

## సెమీస్‌లో అభయ్ నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** నియోస్ వెనిస్ వెర్టె ఓపెన్ స్క్వాష్ టోర్నీలో భారత ప్లేయర్ అభయ్ సింగ్ సెమీఫైనల్లో నిష్క్రమించాడు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో శుక్రవారం రెండో సీడ్ రోరీ స్టీవర్ట్ (స్కాట్లాండ్)తో జరగాల్సిన సెమీఫైనల్లో అభయ్ గాయం కారణంగా బరిలోకి దిగకుండా తన ప్రత్యర్థికి వాకోవర్ ఇచ్చాడు. క్వార్టర్ ఫైనల్లో అభయ్ 11-1, 7-11, 19-17, 8-11, 11-6తో ఆరో సీడ్ విక్టర్ బైర్టస్ (చెక్ రిపబ్లిక్)పై గెలిచాడు.

# సినిమా

## సూపర్ స్టార్ కృష్ణ విగ్రహావిష్కరణ


● బెల్లం దుర్గ, దేవినేని అవినాష్, ఘట్టమనేని బాబీ, కమల్‌హాసన్

**సూ**పర్‌స్టార్ కృష్ణ విగ్రహాన్ని ప్రముఖ నటుడు కమల్‌హాసన్ ఆవిష్కరించారు. విజయవాడలోని గురునానక్ కాలనీ కేడీజీఓ పార్కులో కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 'భారతీయుడు 2' చిత్రం షూటింగ్ కోసం విజయవాడలో ఉన్న కమల్‌హాసన్.. కృష్ణ–మహేశ్‌బాబు ఫ్యాన్స్ ఆహ్వానం మేరకు కృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ''కృష్ణగారి విగ్రహావిష్కరణలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది'' అన్నారు కమల్‌హాసన్. ఈ విగ్రహావిష్కరణలో పాల్గొన్న విజయవాడ తూర్పు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ మాట్లాడుతూ– ''కళామతల్లికి తనదైన శైలిలో సేవలందించి, ప్రేక్షకుల మనసులో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారు కృష్ణగారు. తండ్రి గౌరవాన్ని మహేశ్‌బాబుగారు నిలబెడుతున్నారు'' అన్నారు. ''కృష్ణగారి విగ్రహావిష్కరణ కేవలం పదిరోజుల వ్యవధిలో పూర్తి చేసేందుకు సహకరించిన సీఎం జగన్ మోహన్ రెడ్డిగారికి కృతజ్ఞతలు'' అని కృష్ణ అభిమానుల సంఘం పేర్కొంది. ఈ కార్యక్రమంలో విజయవాడ డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కృష్ణ కుటుంబ సభ్యుడు ఘట్టమనేని బాబీ, వైఎస్సార్‌సీపీ నాయకులు గల్లా పద్మావతి, రాజ్‌కమల్ పాల్గొన్నారు.

**గర్వంగా ఉంది: హీరో మహేశ్‌బాబు**

''నాన్నగారి విగ్రహాన్ని ఆవిష్కరించిన కమల్ హాసన్‌గారికి కృతజ్ఞతలు. నాన్నగారు వదిలి వెళ్లిన జ్ఞాపకాలు, వారసత్వానికి ఇదొక నివాళి. నాన్న విగ్రహం ఏర్పాటుకు కారణమైన అందరికీ, ఈ వేడుక ఘనంగా నిర్వహించిన అభిమానులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు'' అంటూ ట్వీట్ చేశారు మహేశ్ బాబు.

## ఇళయరాజా బయోపిక్‌లో ధనుష్


● ధనుష్, ఇళయరాజా

**సం**గీత జ్ఞాని ఇళయరాజా జీవితం వెండితెరపైకి రానుంది. ఇందులో ధనుష్ ఓ ప్రధాన పాత్రలో నటించనున్నారు. మెర్క్యూరీ గ్రూప్, కనెక్ట్ మీడియా సంస్థలు ఈ బయోపిక్‌ను నిర్మించనున్నాయి. వచ్చే ఏడాది అక్టోబరులో ఈ చిత్రం షూటింగ్ ప్రారంభించి, 2025 ఏడాది మధ్యలో రిలీజ్ చేయాలనుకుంటున్నారు. ఈ సందర్భంగా మెర్క్యూరీ గ్రూప్ సీఈవో, ఎండీ శ్రీరామ్ భక్తి శరణ్ మాట్లాడుతూ –''ప్రాంతీయ కథలతో సినిమాలు తీస్తే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోంది. అందుకే లోకల్, ప్రాంతీయ కథలను అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కించాలనుకుంటున్నాం'' అన్నారు. ''రాబోయే రెండు దశాబ్దాల్లో భారతీయ వినోద పరిశ్రమ మరింత అభివృద్ధి చెందుతుంది. ప్రపంచ వినోద పరిశ్రమలో ప్రసిద్ధి చెందిన మెర్క్యూరి సంస్థతో మెగా బడ్జెట్ సినిమాలను నిర్మించడానికి వారితో చేతులు కలపడం మాకు సంతోషంగా ఉంది'' అని కనెక్ట్ మీడియా ప్రతినిధి వరుణ్ మాథుర్ అన్నారు.


● కాజల్

## వేటాడే సత్యభామ

'**స**త్యా.. ఈ కేసు నీ చేతుల్లో లేదు (ప్రకాశ్‌రాజ్).. కానీ ఆ ప్రాణం నా చేతుల్లోనే పోయింది సార్ (కాజల్ అగర్వాల్)' అనే డైలాగ్స్‌తో మొదలవుతుంది 'సత్యభామ' టీజర్. పోలీసాఫీసర్ సత్యభామ పాత్రలో కాజల్ అగర్వాల్ నటిస్తున్న చిత్రం ఇది. ప్రకాశ్‌రాజ్, నవీన్ చంద్ర కీలక పాత్రధారులు. బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపెల్లి నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందించారు. శుక్రవారం 'సత్యభామ' టీజర్‌ను రిలీజ్ చేశారు. 'సార్.. ఆ గిల్ట్ నన్ను వెంటాడుతూనే ఉంది. వేటాడాలి (కాజల్ అగర్వాల్)', 'ఆ అమ్మాయి చావుకు మీరే కారణం అంటున్నారు. ఈ కేసును మీరు వదిలేసినట్లేనా? (విలేకర్లు).. నెవర్ (కాజల్)' అనే డైలాగ్స్ టీజర్‌లో ఉన్నాయి. ఈ చిత్రానికి సంగీతం: శ్రీచరణ్ పాకాల.

## కొత్తవాళ్లతో సినిమా పెద్ద బాధ్యత - నిహారిక


● యూనిట్‌కి స్క్రిప్ట్ అందిస్తున్న అల్లు అరవింద్

''**మా** పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్‌లో ఇప్పటివరకు వెబ్ సిరీస్‌లు, షార్ట్ ఫిలింస్ చేశాం. తొలిసారి ఫీచర్ ఫిల్మ్ ప్రారంభించాం. ఇంతమంది కొత్తవాళ్లతో సినిమా చేయటం పెద్ద బాధ్యతగా భావిస్తున్నాను'' అన్నారు నిహారిక కొణిదెల. యదు వంశీ దర్శకత్వంలో నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్‌ఎల్‌పీ, శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్‌పై పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మిస్తున్న చిత్రం శుక్రవారం ప్రారంభమైంది. తొలి సన్నివేశానికి నటుడు నాగబాబు కెమెరా స్విచ్చాన్ చేయగా, హీరో వరుణ్ తేజ్ క్లాప్ కొట్టారు. డైరెక్టర్ వెంకీ కుడుముల గౌరవ దర్శకత్వం వహించగా, నిర్మాత అల్లు అరవింద్ స్క్రిప్ట్‌ని యూనిట్‌కి అందించారు. యదు వంశీ మాట్లాడుతూ– ''ఈ సినిమా ద్వారా 11 మందిని హీరోలుగా, నలుగురిని హీరోయిన్లుగా పరిచయం చేస్తున్నాం'' అన్నారు. ''ఈ చిత్రంతో నేను, నా సతీమణి జయలక్ష్మి నిర్మాతలుగా పరిచయమవుతున్నాం'' అన్నారు శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ అధినేత ఫణి. ఈ చిత్రానికి కెమెరా: రాజు ఎడురోలు, సంగీతం: అనుదీప్ దేవ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: మన్యం రమేశ్.

## లింగి లింగిడి..!


● రాహుల్, శివానీ, మిధున్, తేజా మార్ని, 'బన్నీ' వాసు, విద్య

**శ్రీ**కాంత్ మేక, రాహుల్ విజయ్, శివానీ రాజశేఖర్, వరలక్ష్మీ శరత్‌కుమార్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'కోట బొమ్మాళి పీఎస్'. తేజా మార్ని దర్శకత్వంలో 'బన్నీ' వాసు, విద్యా కొప్పినీడి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 24న విడుదల అవుతోంది. రంజిన్ రాజ్, మిధున్ ముకుందన్ స్వరపరచిన ఈ చిత్రంలోని 'లింగి లింగిడి..' అంటూ సాగే పాటను ఇటీవల విడుదల చేయగా, 30 మిలియన్ వ్యూస్‌ను పూర్తి చేసుకుంది. ''ఈ పాటలానే మా చిత్రానికి ప్రేక్షకులు విజయం అందిస్తారనే నమ్మకం ఉంది'' అని హైదరాబాద్‌లో నిర్వహించిన సెలబ్రేషన్స్‌లో 'బన్నీ' వాసు అన్నారు.


● జాన్వీ కపూర్

## రెండు హృదయాల కల

'రూహి' చిత్రం తర్వాత రాజ్ కుమార్ రావు, జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'మిస్టర్ అండ్ మిసెస్ మహి'. 'నో డ్రీమ్ ఈజ్ ఎవర్ చేజ్ ఎలోన్!' అనేది క్యాప్షన్. క్రికెట్ నేపథ్యంలో రూపొందిన ఈ స్పోర్ట్స్ డ్రామా ఫిల్మ్‌కు శరణ్‌శర్మ దర్శకత్వం వహించగా, కరణ్ జోహార్ నిర్మించారు. ''ఒకే కల కోసం రెండు హృదయాలు ఎదురు చుస్తున్నాయి'' అంటూ ఈ మూవీని ఏప్రిల్ 19న రిలీజ్ చేయనున్నట్లుగా జాన్వీ కపూర్ అండ్ టీమ్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

## ప్రేమలో గీతాశంకరం


● ప్రియాంక, ముఖేష్ గౌడ

**ము**ఖేష్ గౌడ, ప్రియాంకా శర్మ జంటగా కె.దేవానంద్ నిర్మిస్తున్న ప్రేమకథా చిత్రం 'గీతా శంకరం'. దీపావళి సందర్భంగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ముఖేష్ గౌడ మాట్లాడుతూ– ''సీరియల్స్‌లో పేరు సంపాదించుకున్నట్లే ఈ సినిమాతో వెండితెరపై కూడా మంచి పేరు తెచ్చుకుంటాననే నమ్మకం ఉంది'' అన్నారు. ''నటనకు మంచి స్కోప్ ఉన్న పాత్ర లభించడం నా లక్‌గా భావిస్తున్నా'' అన్నారు ప్రియాంకా శర్మ. ''ఇరవై కథలు విన్నాం. కానీ రుద్ర చెప్పిన ఈ కథ నచ్చడంతో ఈ సినిమా చేస్తున్నాం. ఈ నెల 14న కొత్త షెడ్యూల్ ఆరంభిస్తాం'' అన్నారు దేవానంద్. ''ప్రేక్షకులకు నచ్చే అంశాలన్నీ ఈ సినిమాలో ఉంటాయి'' అన్నారు రుద్ర. ఈ చిత్రానికి సంగీతం: అబు, కెమెరా: ఉదయ్ ఆకుల.

## మాస్ రింగు...


● సోహైల్

'బిగ్ బాస్' ఫేమ్ సోహైల్ హీరోగా నటించిన తాజా చిత్రం 'బూట్‌కట్ బాలరాజు'. శ్రీ కోనేటి దర్శకత్వంలో గ్లోబల్ ఫిలిమ్స్– కథ వేరుంటాది బ్యానర్స్‌పై ఎండీ పాషా నిర్మిస్తున్నారు. మేఘా లేఖ, సునీల్, సిరి హన్మంత్, ఇంద్రజ కీలక పాత్రలు పోషిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ చిత్రం నుంచి 'రింగు రింగు బిళ్ల..' అంటూ సాగే టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటకి దేవ్ పవార్ సాహిత్యం అందించగా, భోలే షావలి, రఘు రామ్ పాడారు. ప్రేమ్ రక్షిత్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. ''ఫుల్ మాస్‌గా 'రింగు రింగు బిళ్ల..' సాంగ్ ఉంటుంది. సోహైల్ చేసిన మాస్ డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి'' అన్నారు మేకర్స్.

## సరికొత్త ట్రయల్


● 'ది ట్రయల్' పోస్టర్

**స్పం**దన పల్లి, యుగ్ రామ్, వంశీ కోటు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ది ట్రయల్'. స్మృతీ సాగి, శ్రీనివాస నాయుడు కిల్లాడ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 24న విడుదల కానుంది. ''ఇప్పటివరకు తెలుగు తెరపై చూడని కంప్లీట్ ఇంటరాగేటివ్ కథతో, సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌తో ఈ సినిమా కథనం ఉంటుంది'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: శరవణ వాసుదేవన్, సహనిర్మాత: సుదర్శన్ రెడ్డి.

## మంచి సినిమా అంటున్నారు - నిర్మాత సాయి సుధాకర్



''**అ**లా నిన్ను చేరి' చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రేక్షకుల నుంచి ఎక్కువగా స్పందన వస్తోంది. వారంతా ఫస్ట్ హాఫ్‌కి ఎక్కువగా కనెక్ట్ అవుతున్నారు'' అని కొమ్మాలపాటి సాయి సుధాకర్ అన్నారు. దినేష్ తేజ్, హెబ్బా పటేల్, పాయల్ రాధాకృష్ణ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'అలా నిన్ను చేరి'. మారేష్ శివన్ దర్శకత్వం వహించారు. కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మించిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా కొమ్మాలపాటి సాయి సుధాకర్ మాట్లాడుతూ–''మా సినిమా చూసిన చాలామంది తమ జీవితాన్ని చూసుకున్నట్టుగా ఉందనడం సంతోషం. 'అలా నిన్ను చేరి' నిర్మాతగా మొదటి సినిమా అయినా కథకి అవసరం మేరకు ఖర్చు పెట్టా. సినిమా చూసిన మా నాన్నగారు బాగా తీశారని మెచ్చుకున్నారు. నా తర్వాతి సినిమా కోసం ప్రస్తుతం థ్రిల్లర్ జానర్‌లో ఓ కథ విన్నాను'' అన్నారు.